
# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE (A) KAKINADA

## DEPARTMENT OF TELUGU

# BEST PRACTICES

- STORY-YOUNG BLOOD CHRONICLES
- POETRY- YOUTH IN STANZAS
- ESSAYS-ESSAYS FROM THE EDGE

# నాన్న కు ప్రేమతో...



అమ్మ జీవం పోస్తే
ఆ జీవానికి జీవితం ఇచ్చేది నాన్న...
ఓర్పుకు మార్పుకు మార్గదర్శి నాన్న...
జీవిత పాఠాలు నేర్పే మొదటి గురువు నాన్న...
నీతికి నిజాయితీకి నిదర్శనం నాన్న...
నీ ఉన్నతికి సోపానాలు వేసేది నాన్న...
నీ సంతోషమే తన సంతోషంగా భావించేను నాన్న...
ఆపదలో ఆసరాగా నిలిచే నేస్తం నాన్న...
నీ ఆశలకు ఆయువుని ఊహలకు ఊపిరిని నింపేది నాన్న...
నీ కలల సాకారానికి ప్రాకారాలను నిర్మించేది నాన్న...
అందుకే
నాన్న కన్న కలల సాకారానికి కృషి చేయి తుది శ్వాస నీవు విడిచే
వరకు...

నాన్న కు ప్రేమతో....

# మాతృభాష.

"చక్కెర కలిపిన తియ్యని కమ్మని తోడు పెరుగు తెలుగు.." మన తెలుగు..
అంత అద్భుతమైన
తెలుగు భాష, ఉంటుండగా.. పరభాష లో కవితాలు రాయడం ఎందుకో
బాధగా అనిపిస్తోంది..!!

"తెలుగు వెలుగు జిలుగులకు కనకాభిషేకం.."
అని ఎక్కడో లలిత సంగీత పాటను నేర్చుకున్న గుర్తు నాకు..!! మన
తెలుగులో లేనిది
పరభాషలో ఏముంది..? ఎన్నో శాస్త్రాలు,
వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, కావ్యాలు,
పురాణాలు.. గ్రంథాలు సమాహారం..
మన తెలుగు..!! ఆచార - సాంప్రదాయాలతో
పరదేశీయులు దగ్గర ఎనలేని విలువ తెచ్చిపెట్టింది..!! పరభాషా
విజ్ఞానం మంచిదే.. కానీ..!! నీ తల్లి భాషను గౌరవించి, మంచి కవన
రచించు..!! మేలుకోవోయి..!! ముందుకు సాగవోయి..!! తల్లి భాష
"తెలుగు" ను
మరువకోయి..!!


# తెలుగు కవిత్వం



వై. సాయి రమ్య లలిత
B.COM TAX.

* వియన్ని వర్ణించును తెలుగు భాష గొప్పదనం ఈ భాషలోని ఇమిడి ఉంది తెలుగు ప్రజల వ్యాందాతనం.
* సంస్కృతి సంప్రదాయాలకు తెలుగుగడ్డ ఆనవాలం పురాణేతిహాసాలకు పుట్టినిల్లు మన త్రిలింగ దేశం.
* భావ వ్యక్తీకరణలో బహ్వార్థి ప్రజ్ఞాశాలి మనుష్యులం అంతరంగాల్లో పుట్టేలాపిది తెలుగు అక్షరం.
* కవుల కలలు నుండి జాలువారిన తేటతెలుగు అద్భుతం ప్రజలు నరనరాలలో దేశభక్తిని ప్రజ్వరిల్లించడానికి తెలుగుభాషే ముఖ్య కారణం.
* తెలుగు జాతి గొప్పదనం, తెలుగువీరుల సౌర్యం తెల్లదొరల గుండెల్లో గుబులు పుట్టించిన వైనం, ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచి పోయే స్వాతంత్ర్య ఉద్యమం ఘట్టం.
* భావి భారత పౌరులు తెలుగు అక్షరమాల చదివించును దిశానిర్దేశనం.
* అమ్మ అన్న కమ్మనైనా పిలుపును పరిచయం చేసిన తెలుగుభాష నీకు వందనం.
* తెలుగు గడ్డపై పుట్టి తెలుగుభాష మాట్లాడుకోవడం ఎన్ని జన్మల పూర్వఫలం ఈ భువిపై తెలుగు భాష విలసిల్లాలి కలకాలం.

# నాన్న




అమ్మ జీవం పోస్తే
ఆ జీవానికి జీవితం ఇచ్చేది నాన్న
ఓర్పుకు మార్పుకు మార్గదర్శి నాన్న
జీవిత పాఠాలు నేర్పే మొదటి గురువు నాన్న
నీతికి నిజాయితీకి నిదర్శనం నాన్న
నా ఉన్నతికి సోపానాలు వేసేది నాన్న
నా సంతోషమే తన సంతోషంగా భావించేను నాన్న
ఆపదలో ఆసరాగా నిలిచే నేస్తం నాన్న

నాన్న కన్న కలల సాకారానికి కృషి చేయి తుది శ్వాస
నావు విడిచే వరకు.....

1st B.Com tax.
D. Vijaysatya Raja

# గురువులు

మతి హీనులైన మాకు సుభాషిత రత్నాలు చెప్పి
చంచలంగా వున్న మాకు ఛందస్సు చెప్పారు
గాలిలా గమ్యం లేకుండా వున్న మాకు గణిత శాస్త్రం చెప్పి
అజ్ఞానంగా వున్న మాకు విజ్ఞాన శాస్త్రం భోధించారు
భాధ్యతే లేని మాకు హక్కులు విధులంటూ తెలిపే పౌరశాస్త్రం చెప్పి
అదుపుమరచి వున్న మాకు ఆర్థికశాస్త్రం అలవరింపు చేసారు
చరిత్రే లేని మాకు చరిత్ర పాఠాలు చెప్పి చరిత్ర గొప్ప తనాన్ని మాకు
వివరించారు
సూర్య చంద్రుల గ్రహ గతులను గురించి చెప్పి మా జీవన గతినే మార్చేసారు
కొత్త భాషలను నేర్పించి భాషేదైనా మతమేదైనా కులమేదైనా మనుష్యులంతా ఒక్కటే
అనే భావనను మాకు నేర్పి మత సామరస్యాన్ని గూర్చి మాకు చాటి చెప్పారు
మా అజ్ఞానపు చీకట్లను తొలగించి మాలో విజ్ఞాన జ్యోతిని వెలిగించి
మా అభివృద్ధికి కారకులైన మా గురువులకు ఏమి ఇచ్చి తీర్చుకోగలం ఋణం
వారు చెప్పినట్లు నడుచుకొంటూ మది మంచికి సాయపడుతూ
ఉత్తమ పౌరుడిగా నిలిచినప్పుడే వారి ఋణం తీర్చిన
వారమవుతాము.!...

P. Durga Mani Kanta
I.B.Com (Tax)...

## చదువు చదువు

చదువు అవుతుంది నీ మెదడుకు ఎరువు
ఆ ఎరువుతో వస్తుంది నీకు కొలువు
కొలువుతో తీరుతుంది నీకు కరువు
కరువు తీరి వస్తుంది నీ జీవితానికి వెలుగు
ఆ వెలుగును పది మందికి పంచి పెంచుకో నీ పరువు

## అమ్మకు వందనం...

ఒకవైపు బంధాన్ని
మరొకవైపు బాధ్యతను
సరిసమానంగా
మోయగలిగే వ్యక్తి
" అమ్మ "

## అమ్మ దైవం

నువ్వు చూపిస్తే గాని
తెలియని విగ్రహం
నిన్ను మించిన దైవం
ఎలా అవుతుందమ్మ

# అమ్మ ప్రేమ

అమితమైన ప్రేమ అమ్మ.....!
అంతులేని అనురాగం అమ్మ.....!
అలుపెరుగని ఓర్పు అమ్మ ---!
అద్భుతమైన స్నేహం అమ్మ ---!
అపురూపమైన కావ్యం అమ్మ ---!
అరుదైన రూపం అమ్మ ---!

చదువు అవుతుంది నా మెదడుకు బరువు
ఆ బరువుతో వస్తుంది నాకు కొలువు
కొలువుతో తీరుతుంది నాకు కరువు
కరువు తీరి వస్తుంది నా జీవితానికి వెలుగు
ఆ వెలుగును పది మందికి పంచి
పెంచుకో నా పరువు ---!

# అమ్మ

ఆకాశాన్ని అడిగితే చెప్పింది
అమ్మ ప్రేమ తనకంటే విశాలం అని
సాగరాన్ని అడిగితే చెప్పింది
అమ్మ మనసు తనకంటే లోతు అని
కొండతేనెను అడిగితే చెప్పింది
అమ్మ మమత తనకంటే తియ్యనైనది అని
సరాగాల కోయిలను అడిగితే చెప్పింది
అమ్మ పిలుపు తన పాటకంటే మధురమైనది
కొవ్వొత్తిని అడిగితే చెప్పింది
అమ్మ త్యాగం తనకంటే కోటిరెట్లు ఎక్కువని
నేలతల్లిని అడిగితే చెప్పింది
అమ్మ అంటేనే ఓర్పు అని
ఓర్పు అంటేనే అమ్మ అని

# నాన్న

నాన్న అనే రెండక్షరాలు సరిపోవు
నాన్న అనే పదం వర్ణించడానికి

నాన్న అనే రెండక్షరాలు సరిపోవు
నాన్న చేసిన త్యాగాలు వర్ణించడానికి

నాన్న అనే రెండక్షరాలు సరిపోవు
నాన్న యొక్క వ్యక్తిత్వం వివరించడానికి

నాన్న అనే రెండక్షరాలు సరిపోవు
నాన్న నవ్వు వెనుక దాగి ఉన్న బాధ్యతను
తెలియచేయడానికి

నాన్న అనే రెండక్షరాలు సరిపోవు
నాన్న కలలు కంటున్న నా బంగారు భవిష్యత్తును
ఇవ్వడానికి

నా జీవితమే సరిపోదు
మీ త్యాగానికి వెలకట్టడానికి

నాన్న...

# బాల్యం

చంద్రుడు తన కళలను
ప్రదర్శిస్తూ నిండు సున్నా (పౌర్ణమి) లా
ఉండి చివరికి చంద్రుడు కనుమరుగు
అయినట్లు మనిషి తన కళల (బాల్యం,
యవ్వనం, వృద్ధాప్యం) ను ప్రదర్శిస్తూ
చివరికి మనిషే కూడా కనుమరుగు
అయిపోతారు

బాల్యం - నిండు పౌర్ణమి ఒకటే.
నక్షత్రాలని (బోసి నవ్వులు) మేఘాలను (కలతలు)
వెనుక పెట్టి పున్నమి చంద్రుడిని అద్భుతంగా
ఎదుటివారికి (పెద్దలకు) చూపిస్తారు.
చంద్రుడు చల్లనైన, కమ్మనైన వెన్నెలను
ఇచ్చినట్టు మన బాల్యం కూడా మధురమైన
అందమైన జ్ఞాపకాలను ఇస్తుంది.

# స్నేహము

ఒక రోజు ఇద్దరు స్నేహితులు వేసవి సెలవులకు పట్టణంనుండి ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్తున్నారు. అది అడవి మార్గం దారిలో వారికి ఒక ఎలుగుబంటు కనబడింది. దానిని చూసి ఇద్దరు స్నేహితులు పరిగెత్తుకుంటూ ఒక చెట్టు దగ్గరకు చేరారు. ఒకరు చెట్టుపైకి ఎక్కాడు, రెండో వానికి చెట్టు ఎక్కడం రావడం లేదు పైనే మిత్రుడైనా సహాయం చేస్తాడేమో అంటే ముందే చెట్టుపైకి ఎక్కి కూర్చున్నాడు

రెండో వాడు వెంటనే ఒక ఉపాయం ఆలోచించి చచ్చినవాడిలా ఆ చెట్టు క్రింద పడుకున్నాడు. ఇంతలో ఎలుగుబంటు దాని వచ్చింది శవంలా పడుకున్న వానిని వాసన చూసి చచ్చిన శవమని ఎలుగుబంటు వెళ్ళిపోయింది.

ఎలుగుబంటు దూరంగా వెళ్ళిపోయిన తరువాత చెట్టెక్కినవాడు దిగి పడుకున్న వాని



# తెలుగు తల్లి

# మా తెలుగు తల్లికి మల్లెపూదండ

- శంకరంబాడి సుందరాచారి. గారు.

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మాతల్లి......

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి......


అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలచి ఉండేదాక......

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగే దాక
నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం
జై తెలుగుతల్లీ! జై తెలుగుతల్లీ!......

# పట్టుదల

ఒకసారి ఒకపెద్ద యుద్ధం జరిగింది. చిన్న సైన్యం తో ఒకరాజు, పెద్దసైన్యంతో ఒకరాజు యుద్ధం చేశారు. ఎవరి శక్తి కొలదీ వారు పోట్లాడారు. ఎత్తులకు పై ఎత్తులు వేసి ఎదుటి వాళ్ళని చిత్తుచేయాలని ఇద్దరూ ప్రయత్నం చేశారు. కాని పాపం! చిన్నసైన్యం ఉన్నరాజు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. ఆ రాజు మిక్కిలి అలసి పోయాడు. వంటినిండా దెబ్బలతో అతనికి నిలబడే శక్తి కూడా లేకపోయింది. తాను నెగ్గడం ఏమీ కుదరదని తెలిసి ఆ రాజు మెల్లగా ప్రక్కదారిన పారిపోయి దగ్గరలోని ఒక గుహలో దాక్కున్నాడు.

అక్కడ అతనికి ఒకసాలీడు కన్పించింది. అది క్రిందనుండి పైనున్న తనగూటికి చేరుకోవాలని ప్రయత్నం చేస్తోంది. కాని అది క్రిందకు పడిపోతోంది. ఒకసారి కాదు అనేకసార్లు అది క్రిందపడి పోయింది. అయినా అది తన ప్రయత్నం మానక 17 వ సారి తనగూటికి చేరుకొంది.




దాని పట్టుదల చూచిన రాజుకు జ్ఞానోదయమయ్యింది. "ఎన్నికష్టాలు ఎదురైనా పట్టుదలతో కార్యాన్ని సాధించాలి. అని నిర్ణయించుకున్నాడు. "ఈసారి తప్పక శత్రువును ఓడించాలి" అని గట్టిగా నిర్ణయించుకొని మళ్ళీ ఆ పెద్దరాజుతో యుద్ధం చేయటం మొదలు పెట్టాడు. సైనికులకు తగిన శిక్షణ నిచ్చుటం చేత వాళ్ళు సులభంగా శత్రువును మట్టి కరిపించారు. పెద్ద సైన్యం గల రాజే ఓడిపోయాడు చిన్నరాజు విజేత అయ్యాడు.

నీతి:- జయం పొందాలంటే మళ్ళీ మళ్ళీ ప్రయత్నించాలి.

# ఇల్లంటే ఇదే

ఒక రోజు తాబేలు పక్షి మాట్లాడుకుంటూ ఉన్నాయి. అప్పుడు తాబేలు పక్షిని నువ్వు ఎక్కడ ఉంటావు అని అడిగింది. ఆ పక్షి కొమ్మ కొసన ఉన్న తన గూడును చూపించింది. పక్షి 'కర్రపుల్లలతో చేసి ఉంది కదా.... అంది తాబేలు. 'అవును కదా, నేనే కష్టపడి కట్టుకున్నాను' అంది పక్షి సంతోషంగా. దానికన్నా నా డిప్ప చూడ్డానికి బాగుందా... అని తాబేలు. పక్షి ఏమీ మాట్లాడలేదు. 'ఎండ వచ్చినా వాన వచ్చినా నీ గూటిని తాకుతాయనుకుంటాను... అందులో ఎలా ఉంటావో ఏమో.... నేనైతే ఎండ వచ్చినా వాన వచ్చినా ఇంకే ప్రమాదం వచ్చినా ఎంచక్కా నా డిప్ప లోపలికి వెళ్ళిపోతాను. అప్పుడు నాకే ఇబ్బంది ఉండదు. అంది గొప్పలు పోతూ. దానికి పక్షి 'ఇది నేను సొంతంగా నిర్మించుకున్న గూడు



అందుకే అది ఎలా ఉన్నా నాకు ఇష్టమే నీ డిప్ప లోపల నువ్వు ఒకదానివే ఉండగలవు. కానీ నా ఇంట్లో నేనూ నా భార్యా పిల్లలూ అందరం కలిసుండగలం అందుకే నాకు నా ఇల్లే ఇష్టం' అంటూ అక్కడి నుండి ఎగిరిపోయింది. పక్షి చెప్పిన మాటల్లోని వాస్తవాన్ని గుర్తించిన తాబేలు తర్వాత నుంచి ఎదుటి వారిని తక్కువ చేసి మాట్లాడడం గొప్పలు పోవడంలాంటివి చేయలేదు.

నీతి: ఎవరికీ గొప్పలు పోకూడదు, ఎదుటి వారిని, వారి పరిస్థితులను, తక్కువ చేసి మాట్లాడకూడదు.



# గాడిద — గుర్రం

రామయ్య అనే వ్యాపారి సరుకులను గాడిద మీద వేసుకొని తన గుర్రం ఎక్కి వూరుగూరు వెళుతున్నాడు. కొంత సేపటికి బరువు మోస్తున్న గాడిదకు ఆయాసం వచ్చి నా పొప్పు బరువును మోయుమని గుర్రాన్ని అడిగింది. గుర్రం అది నా బాధ్యత కాదు. బరువులు మోయడానికి నువ్వు. సుఖంగా జీవించడానికి నేను అన్నది. బరువు మోయలేని గాడిద నడుము విరిగి క్రిందపడింది. వెంటనే వ్యాపారి గాడిదను అక్కడే వదిలి. ఆ బరువు మొత్తాన్ని గుర్రం పై వేసి తనూ ఎక్కి ప్రయాణం సాగించాడు. ఆ కొంచం బరువును ముందే మోస్తే నాకు ఈ గాడిద బరువు తప్పేది కదా అని గుర్రం మనసులో బాధపడింది.

**నీతి:** బరువు పంచుకుంటే బతుకు భారం తగ్గుతుంది.

# పెద్ద సాహసం :

అనగనగా ఒక అడవిలో తోడేలు ఉండేది. అడవిలో జంతువులను చంపి తిని. ఆకలి తీర్చుకునేది. ఒక్కసారి మాత్రం ఎంత వెతికినా దానికి ఆహారం దొరికేది. కాదు. అలాంటప్పుడు అది రాత్రిపూట అందరూ నిద్రపోయే సమయంలో ఆ అడవికి దగ్గర్లో ఉన్న గ్రామానికి వెళ్ళి మేకల్ని చంపి, అడవికి తెచ్చుకుని తింటూ ఉండేది. తోడేలు చేసే పనులను ఆ అడవిలో ఉండే ఒక కోతి కుతూహలంగా గమనించేది ఆ విషయం తెలుసున్న తోడేలు తాను చేస్తున్న పనుల గురించి కోతికి గొప్పలు చెప్పేది. యజమానులకు తెలియకుండా మేకలను ఎలా చంపుతుందో కోతికి వివరించి చెప్పేది. ఆ మాటలు విన్న కోతికి తోడేలు ఊరి వాళ్ళ కళ్ళు కప్పి మేకల్ని ఏ విధంగా పట్టుకుంటుందో చూడాలనిపించేది. ఒక రోజు కోతి 'మిత్రమా ఆ గ్రామానికి వెళ్ళేటప్పుడు నన్ను కూడా తీసుకెళ్తావా? నీ పనితనం చూడాలనుంది' అని తోడేలును అడిగింది. దానికి తోడేలు 'ఈ రాత్రికే నిన్ను తీసుకెళ్తాను. సిద్ధంగా ఉండు అని చెప్పింది. తన ముచ్చట తీరబోతున్నందుకు కోతి చాలా మురిసిపోయింది. ఈ లోపల తన మేకలు అప్పుడప్పుడూ మాయం అవుతున్న సంగతి ఊరి వాళ్ళకి అర్థమయ్యింది. ఊర్లో యజమానులు తెలుసుకోవడం కోసం మేకను ఎరగా పెట్టి ఎదురు చూసారు. తోడేలుతో మాటు వేసిన కోతికి చూసిన

మేకలు ఎలా మాయమవుతున్నాయో అర్థమయ్యింది. వెంటనే తోడేలుపై కర్రలతో దాడి చేసారు. పక్కన ఉన్న కోతిని కూడా కొట్టసాగారు. ఆ దెబ్బలు తట్టుకోలేక కోతి. మీ మేకల్ని తినడానికి వచ్చింది తోడేలు నేను కాదు. కదా? నన్నెందుకు కొడుతున్నారు? వదిలేయండి' అని ప్రాధేయపడింది. 'తోడేలుకి సహాయంగా వచ్చింది నువ్వు ఎలా వదిలి పెడతాం' అంటూ ఇంకాస్త గట్టిగా కొట్టసాగారు. ఆ యువకులు తోడేలు వైపు తిరగగానే కోతి నెమ్మదిగా అక్కడి నుంచి తప్పించుకొని 'బతుకు జీవుడా' అనుకుంటూ అడవికి చేరుకుంది దొంగతనం చేయడమే కాదు. దొంగ పనులు చేసేవారి పక్కన ఉండటం కూడా తప్పే. ఇంకెప్పుడు ఇలాంటి బుద్ధి లేకుండా పనులు చేయకూడదను కుంటూ లెంప లేసుకుంది.

**నీతి :** దొంగతనం చేయడమే కాదు, దొంగ పనులు చేసేవారి పక్కన ఉండటం కూడా తప్పే.



# రైతు కవిత

నువ్వే మట్టిగా బతుకుతావు.
మా కోసం బతుకుతావు!
మట్టిని దైవంగా కొలుస్తావు.
పైరును ప్రాణంగా భావిస్తావు!
నీ స్వేదంతో నేలను తడుపుతావు
వాన చుక్క కోసం పడిగాపులు కాస్తున్నావు.
నేల నుంచి సిరులు పండిస్తున్నావు!
కరువు లేక వరదలతో నిరంతరం యుద్ధం చేస్తున్నావు.
కష్టపడి పంట సాగు చేస్తున్నావు.
గిట్టుబాటు ధర లేక బాధపడుతున్నావు!
అందరికీ అన్నం పెడుతున్నావు.
నువ్వే మాత్రం పురుగుల మందు సేవిస్తున్నావు!
నీ నవ్వే మాకు సుభిక్షం రైతన్న.
నీ కన్నీరు మాకు దుర్భిక్షం రైతన్న!
రైతు బతుకులు మారాల్సింది చట్టాలలో కాదు.
రైతు బతుకులు మారాల్సింది వ్యవసాయ క్షేత్రంలో!

# గురువు కవిత

అక్షరాలు దిద్దిస్తున్నప్పుడు తెలియలేదు...
నా జీవితాన్ని మలుపు తిప్పుతున్నారని...
కోపగించుకున్నప్పుడు తెలియలేదు.
నాపై బాధ్యతలు పెంచుతున్నారని
చేతి మీద కొట్టినప్పుడు తెలియలేదు...
నా చేతికి పదును పెడుతున్నారని...
ప్రశ్నలడిగినప్పుడు తెలియలేదు...
ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారని...
పరీక్ష పెడుతున్నప్పుడు తెలియలేదు...
నా ఆత్మవిశ్వాసాన్ని పరీక్షిస్తున్నారని...
మార్కులిస్తున్నప్పుడు తెలియలేదు...
నాలో సామర్థ్యాన్ని నింపుతున్నారని...
ఈ క్షణం తెలుస్తుంది...
నాలో... ఒక విశాల రూపాన్ని.
సృష్టిస్తున్నారని...
ఒక మహాశక్తిగా మలిచారని
కాలం వెనక్కి వెళ్తే... మెల్లగా మళ్లీ...
దెబ్బలు తింటాం...
మీ అనురాగానికి పాత్రులమవుతాం!

# అమ్మ



మమతకు మారుపేరు అమ్మ
అనురాగానికి అర్థం అమ్మ
ఆప్యాయతకు ఆలవాలం అమ్మ
త్యాగానికి ప్రతిరూపం అమ్మ
నిస్వార్థ ప్రేమకు నిలువుటద్దం అమ్మ
నా అభివృద్ధికి బంగారు బాట వేసేది అమ్మ
నా ఆశలకు ఆయువు నింపేది అమ్మ
నా ఊహలకు ఊపిరి పోసేది అమ్మ
నా జీవన గమనంలో మైలు రాయిగా నిలిచేది అమ్మ
నేను ప్రగతి రథంలో దూసుకుపోతుంటే
అందరి కంటే ఎక్కువ సంతోషించేది అమ్మ
అమ్మ లేకుంటే నేను లేనన్నది నిజం
ప్రపంచంలో అందరికంటే అదృష్టవంతులు ఎవరంటే
అమ్మ ప్రేమను సంపూర్ణంగా పొందే వాళ్ళే అని నేనంటా....



"మనుష్యుడు ఎంత గొప్పవాడైతే,
అంత కఠినమైన పరీక్షలను
దాటవలసి వస్తుంది".

"అనుకున్నది సాధించాలంటే
ఓర్పు ఒక్కటే కాదు
ఎంతో ధైర్యం కూడా ఉండాలి"

"జీవితంలో ధనం నష్టపోతే
ఏమీ కోల్పోనట్లు, కానీ
వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం
కోల్పోయినట్లే".

M. Durga prasad.
Ist BSc physics
Roll : 33.

# అమ్మ కోసం.

"ఏ అమ్మ అయినా తన బిడ్డను
అడుగు నడిపిస్తుందంటే
తన ఊపిరి కూడా పోస్తుందని అమ్మ
తెలు...

తన బిడ్డ ఒక ముద్ద కోసం అన్నం
అమ్మ చేయి [illegible] గోరుగా
బయటపడి(?)"

"నవ్వు(?) లేని అమ్మ కూడా బిడ్డకు
ముద్దు పెట్టగలదు...
మాట్లాడని అమ్మ కూడా తన బిడ్డ
కమ్మ(?) పాడగలదు...

కన్నులేని అమ్మ కూడా తన బిడ్డకు
వెలుగు దారి చూపగలదు...

అందుకే అంటారు అనిర్వచనీయం(?) ఆత్మబంధువు(?).
అమ్మ ప్రేమ ఒక్కటే...

M. మల్లిప్రసాద్(?)
Bsc physics
Roll:- 33.

* చందమామయ్య *

నేను ఏకాంతంగా ఉన్న వేళ,
నా తోడు నువ్వు.
అమ్మ గోరుముద్దలు పెట్టే వేళ,
నేను తినడానికి కారణం నువ్వు.
నా మనస్సు గాయపడిన వేళ,
నా ఓదార్పు నువ్వే.
నాకు ఎవ్వరు లేరు అనుకునే వేళ,
నా కుటుంబానివి నువ్వు.
స్నేహం కోరుకునే వేళ,
ఒక అద్భుతమైన అనుబంధానివి నువ్వే.
నా హృదయం నీ కోసం చూసిన వేళ,
వెన్నెలను కురిపించిన అమ్మవి నువ్వే
చీకటికి భయపడే వేళ
దారి చూపించిన నాన్నవి నువ్వే.
నిన్ను చూసినప్పుడు వచ్చే నా చిరునవ్వు,
నిన్ను కలిసినప్పుడు కలిగే నా ఆనందం
ఈ ప్రపంచంలో ఎవ్వరూ నాకు ఇవ్వలేరు...
ఇలాగే ఎప్పుడు ఈ ప్రపంచానికి, నాకు
సంతోషాన్ని పంచుతావని కోరుకుంటూ
నీ విజయ...,

డి. విజయ
B.Sc Physics
Reg No:- 232PHY02

# బాల్యం

చంద్రుడు తన కళలను
ప్రదర్శిస్తూ నిండు పున్నమి (పౌర్ణమి) లా
ఉండి చివరికి చంద్రుడు కనుమరుగు
అయినట్టు మనిషి తన కళల బాల్యం
యవ్వనం, వృద్ధాప్యం ను ప్రదర్శిస్తూ
చివరికి మనిషి కూడా కనుమరుగు అయిపోతాడు.

బాల్యం - నిండు పౌర్ణమి ఒకటట
నక్షత్రాలన్ని (బాసి నక్షత్రాలు) మేఘాలను కలువు
వెనుక నెట్టి ఉన్నాయి చంద్రుడిని అద్భుతంగా
ఎదుటివారికి (పెద్దలకు) చూపిస్తాయి.
చంద్రుడు చల్లనైన, కమ్మనైన వెన్నెలను
ఇచ్చినట్టు మన బాల్యం కూడా మధురమైన
అందమైన జ్ఞాపకాలను ఇస్తుంది

జీవిత సత్యం.
ఆగిపోతున్న ప్రాణం
కదిలిపోతున్న కాలం
రెండింటి మధ్య పోరు కుదరక
నలిగిపోతున్న జీవితం

డి. విజయ
BSC-Physics
Reg No:- 282PHY02

# స్నేహం గొప్పతనం

ఒక ఊరిలో జగదీష్, విజయ్ అని ఇద్దరు పిల్లలు ఉండేవారు. వారి ఇద్దరు ఒకే పాఠశాలలో చదువుకునేవారు. విజయ్‌ని తల్లిదండ్రులు బాగా గారాబం చేశారు. అంతే కాకుండా అవసరం లేకుండా చాలా విలువైన దుస్తులు, వస్తువులు కొనిచ్చేవారు. అలా పెంచడంతో విజయ్‌కి బాగా గర్వం పెరిగింది, తనతో ఉన్న స్నేహితులను చులకనగా చూసేవాడు. తన వస్తువులు వారితో ఎక్కడ పంచుకోవాల్సి వస్తుందని ఒక్కడే ఉండేవాడు. జగదీష్ అలా కాదు. అందరితో కలిసిమెలిసి ఉండేవాడు. తన దగ్గర ఏమి ఉన్నా వాటిని అందరికీ ఇచ్చేవాడు. ఒక రోజు విజయ్ కొత్త ఫోన్ తేవడం చూసి జగదీష్, 'నీ ఫోన్ బాగుంది, నేను ఒకసారి చూసి ఇచ్చేస్తా' అని అడిగాడు.

విజయ్ "లేదు, నేను నీకు ఇవ్వను. ఇది మా నాన్నగారు నాకోసం ఎంతో ఎక్కువ డబ్బులుపెట్టి కొన్నారు. నేనొక్కడినే వాడుకుంటాను" అన్నాడు. అలా తన వస్తువులు కానీ ఏమీ ఎవరితోటి స్నేహం చేయలేదు.

అలా ఒక సంవత్సరం గడిచింది. విజయ్ ఉన్న గ్రామంలో కళాశాలలు లేదు. అందుకని విజయ్‌ని పట్టణంలోని ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అక్కడే "హాస్టల్

ఉంటారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండటంతో ఆ బాధానికి తెలియకుండా విజయ్ చాలా ఒంటరితనం మొదలయ్యింది. తనకి వ్యాపారాన్ని స్వయం చేయడం అలవాటు లేక విజయ్ బాధపడుతూ ఏడుస్తూ భరిస్తూ ఉండేవాడు. జగదీష్ కూడా అదే కష్టాలలా చూసి విజయ్ జగదీష్ దగ్గరికి వెళ్ళాడు. జగదీష్ విషయం తెలుసుకున్న విజయ్ నీ బాధ పడకు అన్ని చెప్పాడు. జగదీష్ ని తన తల్లిదండ్రులు కూడా తనని ఇదే కష్టాలలా చేశారు. మనిద్దరం ఒకే ఊరి నుంచి వచ్చాం అని ఇద్దరు ఒకరికొకరు తోడుగా ఉండాం అన్నారు.

విజయ్ ధైర్యం వచ్చింది, సంతోషం కలిగింది. ఊరు ఉన్నప్పుడు తను ప్రవర్తించిన తీరు పట్ల చాలా సిగ్గుగా అనిపించింది. ఖరీదైన వస్తువులు తనకు ఆనందాన్ని, తృప్తిని ఇవ్వలేవని తెలుసుకున్నాడు., ఒంటరిగా స్వయంగా ఉండటం, కలవడం చాలా అవసరం అని తెలుసుకున్నాడు.

K. Madhavi

Roll No:- 36

Class:- BSc. Physics

# పాఠశాల తెలుగు వ్యాసాలు

సీతారత్న కుమారి గారి 101 పాఠశాల తెలుగు వ్యాసాలు అనే ఈ సంకలనంలో విద్యార్థులకు ఉపయోగపడే 101 వ్యాసాలు ఇందులో ఉన్నాయి అవి వరుసగా...

గ్రంథాలయాలు. ఉన్నత విద్య. వయోజన విద్య - నిరక్షరాస్యతా నిర్మూలన. అందరికీ విద్య. విద్యార్థులు క్రమశిక్షణ, ఆధునిక విద్యా విధానం, విద్యార్థులు - రాజకీయాలు, కంప్యూటర్. ఎన్నికలు కాలుష్యం - నివారణ. పొదుపు. పంచవర్ష ప్రణాళికలు, భారతదేశాభివృద్ధి - పరిశ్రమల పాత్ర. భారతదేశం - అణుశక్తి. ధూమపానము - అనర్థాలు. మహిళలు - అత్యాచారాలు. వార్తాపత్రికలు. విహారయాత్రలు. స్త్రీవిద్యలు. సహకార సంఘములు, స్వచ్ఛంద సేవ. నల్లడబ్బు. ఆహార సమస్య. తీవ్రవాదం లేక టెర్రరిజం, మహిళాభ్యుదయం, దారిద్ర్య నిర్మూలన, మన మహోత్సవం వన్యప్రాణి సంరక్షణ. ఉపగ్రహాలు. లఘు పరిశ్రమలు, సమ్మెలు, సోమరితనం. స్త్రీలు - సమానహక్కులు. లలితకళలు. తీర్థయాత్రాస్థల సందర్శన. రోడ్డు-రైలు-విమాన ప్రమాదాలు, వరకట్న సమస్య బలవన్మరణాలు. ఆకాశవాణి టెలివిజన్. భారతీయ వ్యవసాయ విధానము. బలవన్మరణాలు ఆకాశవాణి, పండుగలు, నిరుద్యోగ సమస్య. కారణాలు పరిష్కార మార్గాలు. అణుశక్తి. అవినీతి. భారతదేశం - అంతరిక్ష పరిశోధన, సినిమాలు - వాటి ప్రభావం, భారతదేశ జనాభా సమస్య

కుటుంబనియంత్రణ, గ్రామీణాభివృద్ధి పథకాలు లేక గ్రామాభ్యుదయములు, ప్రకృతి మానవుడు, భారత దర్శనములు భూదాననిర్వహణం, ఇత్తరిండ్ల సమస్యలు, వాతావరణ కాలుష్యం, ధ్వని కాలుష్యం, అడవులు వాటి ప్రయోజనం, విద్యుచ్ఛక్తి, ధరల పెరుగుదల సమాజ దురాచారాలు సంస్కరణలు, మాతృభాషలో విద్యాబోధన దులు దేశభాషలందు తెలుగు లెస్స, నాకు నచ్చిన కవి, బాలల అభ్యుదయం. గిరిజనులు - హరిజనులు, గృహనిర్మాణం - ప్రభుత్వసహకారం గ్రంథాలయ వ్యవస్థ, మత్స్యపరిశ్రమ, దేశభక్తి ప్రాంతీయ పార్టీలు వివిధ వస్తు ప్రదర్శనలు ప్రకృతి వైపరీత్యాలు వృత్తివిద్యా శిక్షణ జాతీయ సమైక్యత జాతీయ భావం. దేశరక్షణ యువతుల కర్తవ్యం. మొత్తం 101 వ్యాసాలున్నాయి.

V. Satya Sri
BSc Physics
Roll No : 16

# గురువులు

తల్లి లాగ ఆదరించి
తండ్రిలాగ బుద్ధి చెప్పి
మంచి దారిలో బోధించి
జీవితాన్ని రూపుదిద్దే మార్గదర్శకులు

మా గురువులు ...
సూర్య తేజం లాంటి మా గురువులు
చంద్ర బింబం లాంటి విద్యార్థులు
దారిని చూపే పుస్తకాలు
ఇవే మా భవిష్యత్ కి నిర్దేశాలు!
చిరు దీపమై దారిని చూపే సహకారాన్ని
నేర్పించే మహర్షి గురువు
సముద్రం వంటి జ్ఞానాన్ని నేర్పిస్తూ
ఉపాయంగా మంచి భయాన్ని నేర్పిస్తూ
విద్యార్థుల భవిష్యత్తునే బంగారు బాటలు వేసి
విద్యార్థుల జీవితాలను చక్కదిద్దేవారే గురువులు.

# మంచి మనసు

- మనల్ని నమ్మించి మోసం చేసేవాడు ఎక్కడో.
నుండో రాడు. మంచి వాడిగా నటిస్తూ మన పక్కనే ఉంటాడు.

- మంచి అనేది మనసులో ఉండాలి
  చేసే పనిలో ఉండాలి - -
  ఊరికే చెప్పే మాటలలో కాదు - - - -

- ప్రతి అనుభవం జీవితంలో. ఎక్కడో ఒక చోట
  ఉపయోగపడుతుంది, ఎందుకంటే - - -
  ఏ అనుభవం సులువుగా రాదు, అనుభవిస్తే తప్ప.


- తిట్టే వాడికి దగ్గరున్నా
  - - - పర్లేదు, కానీ - - - -
  పొగిడే వాడికి మాత్రం దూరంగా
  - - - ఉండండి - - - -

- తెరిచిన పుస్తకం నా జీవితం - - -
  ప్రతి కాగితం పై ఓ కవిత్వం
  అందంగా రాసుకున్న విషాదం - - -
  - - ఎప్పటికి సర్దుండి పోయేలా గతం - - -

# బాల్యం

బాల్యం

బరువెక్కుతోంది....
మోత బరువులాగా
పనికి రాని చదువులాగా
చెత్త కుప్పల్లో
బుక్కెడు బువ్వ కోసం
చేసే యుద్ధాలలాగా....
గనుల్లో
ఖార్ఖానలలో...
వెట్టి చాకిరి
చీకటి లో....
బంగారు భవిష్యత్తుకి
బాటలు వేయాల్సిన
రేపటి తరం
ఛిద్రమైన కలల లాగా
కొట్టుమిట్టాడుతుంది
మనసున్న
మానవతా వాదులారా....
మేల్కొండి
కొత్త ఊపిరితో ఉన్న
బాల్యాన్ని బతికిద్దాం.....


పేరు :- G. రాణి
టీచర్ పేరు :- అరుణ టీచర్
అంశం :- సృజనాత్మక కళ
గ్రూప్ :- B. COM. (C.A)
రోల్ నెం :- 26

# ఓ చిన్న ప్రేమ కథ

అప్పట్లో ఇంటర్ చదువుతున్న ఒక అబ్బాయి...
తనకి స్నేహం అన్న స్నేహితులు అన్న చాలా ఇష్టం...
దాంతో తనకి స్నేహితులు కూడా ఎక్కువగానే ఉండేవారు,
అమ్మాయిలు, అబ్బాయిలు అనే తేడా లేకుండా అందరితోనూ
స్నేహం చేసేవాడు, వారికి కూడా ఆ అబ్బాయి అంటే
ఎంతో ఇష్టం...

కాకపోతే చిన్న చిన్న పరిచయాల వల్ల
ఏర్పడే స్నేహాలకి దూరంగా ఉండేవాడు. ఎందుకంటే
అవి ఎక్కువ కాలం నిలబడవని తన నమ్మకం...

అప్పట్లో ఆ అబ్బాయికి లైబ్రరీకి వెళ్ళి
చదువుకునే అలవాటు ఉండేది. అక్కడే ఒక
అమ్మాయి పరిచయం అయింది. ఆ పరిచయం
కాస్త, స్నేహంగా ఏర్పడింది...

ఒక రోజు ఆ అమ్మాయి తన ఇంటి వద్ద ఉండే చిన్ననాటి స్నేహితురాలు అయిన నికితని, కాలేజీకి తీసుకొచ్చింది. ఆ అమ్మాయి తన స్నేహితురాలని అందరికి పరిచయం చేసింది. ఆ అబ్బాయి తనని మొదటి సారిగా చూడడం. ఆ అమ్మాయి, ఆ అబ్బాయికి కూడా నికితన్ని పరిచయం చేసింది, ఆ అబ్బాయి నికితని చూడగానే ఆ క్షణం తనని అలానే చూస్తూ ఉండిపోయాడు తను ఉన్నంత సేపు ఆ అబ్బాయి నికితని చూస్తూ ఉండిపోయాడు...


అలా కొన్ని రోజులు తర్వాత ఆ అబ్బాయి నికితని గాఢంగా ప్రేమిస్తాడు. అది తెలిసిన ఆ అమ్మాయి నికిత ఎన్ని రోజులు బ్రతకదు అని విషయం చెప్పడం అనుకున్న లోపే, అక్కడ నుంచి ఆ అబ్బాయి వెళ్ళిపోయాడు. ఒక రోజు కూడా ఆ అబ్బాయి నికితని చూడకుండా ఉండలేకపోయాడు...

అలా కొన్ని సంవత్సరాలు గడిచాయి. ఆ అబ్బాయి

ఒక రోజు నిఖిల దగ్గరికి వెళ్లి "ఐ లవ్ యు" అని ప్రపోజ్ చేస్తాడు. దానికి సమాధానం చెప్పకుండానే 'నన్ను చూడకుండా ఒక రోజు గడుపు' అని నిఖిల ఉత్తరం రాసింది. ఆ అబ్బాయి సరే అన్నాడు. ఆ అబ్బాయి నిఖిలని చూడకుండా ఒక రోజు మొత్తం గడిపేస్తాడు, కాని అతడికి తెలియదు, నిఖిల కేవలం 24 గంటలు మాత్రమే బ్రతుకుతుందని మరుసటి రోజు నిఖిలని చూడటానికి వచ్చి ఇంటి దగ్గరకు వెళ్లాడు...


అక్కడ ఏడుపులు... కేకలు.. నిఖిల చనిపోయింది. అది చూసిన ఆ అబ్బాయి ఒక్కసారిగా కిందికి ~~కుప్పకూలిపోయాడు~~... కుప్పకూలిపోయాడు...

ఆమె చనిపోయేముందు ఆ అబ్బాయికి రాసిన ఉత్తరంలో ఇలా ఉంది...! 'నన్ను చూడకుండా నువ్వు ఒక్క రోజు ఉండగలిగావు. అలాగే ప్రతిరోజు నువ్వు నవ్వుతూ ఇలాగే ఉండాలని అనుకుంటున్నాను.' "ఐ మిస్ యు" అని రాసింది. అది చదివిన ఆ అబ్బాయి ఇంక ఏడుపు ఆపుకోలేక ఏడుస్తున్నాడు...



# అమ్మ

అమ్మ రెండు అక్షరాల మాట
అలుపెరుగని బిడ్డ అమ్మ.....
అమితమైన ప్రేమ అమ్మ.....
అద్భుతమైన స్నేహం అమ్మ....
అంతులేని అనురాగం అమ్మ....
అపురూపమైన కావ్యం అమ్మ....
అందమైన రూపం అమ్మ......



పేరు : పి. కనక మహాలక్ష్మి

కాలేజ్ : పి.ఆర్ డిగ్రీ కాలేజ్ కాకినాడ

గ్రూప్ : 1st ఇయర్ బి.కాం (సి.ఎ)

సబ్జెక్టు : తెలుగు

క్రమసంఖ్య : 45

కథ పేరు : అమ్మమాట

# అమ్మమాట

అనగనగా ఒక ఊరిలో జలజలపారే నదిఒడ్డున ఉన్న ఒక్క చెట్టుపై ఒక పక్షి గూడుకట్టుకొని తన చిన్న చిన్న ముగ్గురు పిల్లలతో సంతోషంగా కాలం గడుపు-తున్నాయి. ఒక నాడు ఆ పక్షి తన పిల్లల మేత కోసం వెళ్ళి తిరిగి వచ్చే సమయానికి మూడు పిల్లలలో ఒక పిల్ల గూటి నుంచి తల బయటకు పెట్టి బయటి ప్రపంచం చూస్తుంది. ఇంతలో తల్లి వచ్చి ఆ పిల్లను కొప్పడి, ఇంకెప్పుడు బయటకు చూడకూడదు, పొరపాటున క్రిందపడవచ్చు, లేక మన శత్రువులు హఠాత్తుగా వచ్చి ఎత్తుకెళ్ళవచ్చు, మీరు పెద్ద అయిన తరువాత నాలాగా బయటకు వెళ్ళవచ్చు అని ముద్దుగా మందలించింది.

మరునాటి ఉదయం ఆ పక్షి మేతకు వెళ్ళింది, అమ్మమాట లెక్క చెయ్యకుండా ఆ పక్షిపిల్ల మరల గూటి అంచువరకు వచ్చి బయటి వింతలను ఆదమరచి చూస్తుంది. ఆ సమయంలో పెద్దగాలి వీయడం తో పట్టు తప్పి కాలుజారి నదిలో పడి కొట్టుకొని పోయి ప్రాణాలు వదిలింది.

**నీతి:- పెద్దలమాట విననిచో ఆపదలు తప్పవు**

# గురువు



ఉత్సాహం ఊపిరిగా నింపి
ఉల్లాసం అనే నీటిని చల్లి
ఉత్తేజ కిరణాలను అందించి
అక్షర బద్ధముగా క్రమశిక్షణలో కంచె వేసి
సమాజం అనే తోటలో.
విద్యార్థి అనే మొక్కను పెంచిన
మంచి పౌరుడు అనే వృక్షమే
"గురువు"



# అమ్మ ప్రేమ



T. జయ అంజని.
B.COM (C.A)

అనురాగానికి అర్థం అమ్మ!
మమకారానికి మూలం అమ్మ
సుఖదుఃఖాల సుడిగుండాల నడుమ
తీరాన్ని చేర్చు ప్రతి ఇంటి పట్టుకొమ్మ
అలసటకు దూరం అమ్మ
పయనానికి తీరం అమ్మ
నిస్వార్థమైన ప్రేమకు గుర్తుగా
దేవుడు పంపిన నిలువెత్తు రూపం అమ్మ !

# టోపీల వ్యాపారి



ఒక ఊరిలో కాశీనాథుడు అనే ఒక టోపీలు అమ్మేవాడు ఉండేవాడు. అతడు చాలా నీతిమంతుడు. టోపీలను తక్కువ లాభానికే అమ్మేవాడు. అతడు వేరే దేశాల నుండి టోపీలను తెప్పించి సరసమైన ధరలకే అమ్మడంతో జనం అతని దగ్గర టోపీలను ఎగబడి కొనేవారు. అంగడిలో ఉన్నప్పుడు వ్యాపారంలో వచ్చిన డబ్బును అతడు ఒక టోపీలో దాచుకునేవాడు.

ఒక రోజు పూరి జగన్నాథుని రథ మహోత్సవం ఉండడంతో అతడు రథము వెళ్ళే దారిలో ఒక చిన్న దుకాణం పెట్టుకున్నాడు. మొదటి రోజే చాలా టోపీలు అమ్మాడు.

ఎప్పటిలాగే డబ్బును ఒక టోపీలో దాచుకున్నాడు.

వాటిని పట్టాక ఆ సంపాదన ఎంతో ఇష్టపడదామని, తన డబ్బు దాచుకున్న టోపీ కోసం వెతికాడు. టోపీ దొరకలేదు. అతనికి గుండె ఆగినంత పనైంది. "అయ్యో! నేను చాలా కష్టపోయానే, పారేసుకుని డబ్బు దాచుకునే టోపీని అమ్మేసుకున్నాను" అని బాధతో కుమిలిపోతూ, రాత్రంతా నిద్రపోలేదు.

మరునాడు ఉదయాన్నే ఆ బజారుకి వెళ్లి 'ఎవరైనా నా ~~డబ్బు~~ డబ్బు ఉన్న టోపీ దొరికిందా' అని అడిగాడు.

"ఎవరైనా నువ్వు డబ్బు దాచిన టోపీ దొరికితే తిరిగి నీకు ఇస్తారా! నీ మూర్ఖత్వం కాకపోతే ఏంటి" అని అంతా ఎగతాళిగా నవ్వారు.

కొంచెం సేపు అయ్యాక, ఒక ముసలాయన దిగులుగా కూర్చున్న కాశీనాథ్ దగ్గరకు వచ్చి "నాయనా! నువ్వు ఇచ్చిన టోపీ చాలా బరువుగా ఉంది. ఇది తీసుకొని నాకు తేలికగా ఉన్న టోపీని ఇవ్వు" అని అన్నాడు.

కాశీనాథుడు ఆ టోపీని తీసుకొని తేలికైనా టోపీని ఇచ్చి ఆ ముసలాయనను పంపేశాడు. టోపీ ఎందుకు బరువుగా ఉంది అని చూడగా, అతనికి అందులో దాచిన డబ్బు కనిపించింది.

# తెలివైన మేక

ఒక అడవిలో కొన్ని మేకలు మేత మేస్తున్నాయి. పక్కనే కాలువ పారుతూ ఉంది కాలువ అటువైపు పచ్చటి గడ్డి ఒక మేకకు కనిపించింది. ఆ గడ్డిని తినాలి అంటే కాలువ దాటాలి ఎలా అని ఆలోచించుకుంది. ముందుకు వెళ్ళింది కొద్ది దూరంలో కాలువ దాటడానికి సన్నటి కర్రదుంగ కనిపించింది పై నుండి మెల్లగా వెళ్ళి ఎలాగైనా ఆ గడ్డిని తినాలని మేకకు ఆత్రుత దుంగ పై నడుస్తుంది. మేక. అప్పుడే అటువైపు నుండి మరొక మేక ఇటు వైపు వస్తుంది.

ఆ దారి రెండు మేకలు నడవడానికి వీలులేదు. అవి రెండు మధ్యలోకి వచ్చాయి. నేను ముందు వచ్చాను అంటే నేను వచ్చాను. అని రెండు పోట్లాడుకుంటున్నాయి. చిన్నప్పుడు తల్లి మేక చెప్పింది. గుర్తుకు వచ్చింది. ఇద్దరూ పోట్లాడి కాలువలో పడి కొట్టుకుపోయారన్న విషయం గుర్తు వచ్చింది.

వెంటనే మొదటి మేక రెండవ మేకతో ఇద్దరు పోట్లాడితే కాలువలో పడి కొట్టుకుపోవడం కాబట్టి ఇద్దరం క్షేమంగా కాలువ దాటాలంటే నేను మెల్లగా కూర్చుంటాను నువ్వు నా పైన నుంచి దాటి వెళ్ళు అని చెప్పింది. రెండవ మేక సరే అని మేక పై నుండి దాటి వెళ్ళింది.

రెండు మేకలు క్షేమంగా కాలువ నుంచి బయట పడ్డాయి.


నీతి: ఆలోచించి అడుగులో ఆపదలో రక్షించుకోవచ్చు.

# ఇద్దరు దొంగలు

శ్రీ బొబ్బిలి పట్టణంలో సతీశ్, పరేశ్ అనే ఇద్దరు దొంగ లుండే వారు. వారిద్దరు పట్టణానికి దగ్గరున్న పల్లెటూరి వాళ్ళను బెదిరించి వారి దగ్గర నుండి డబ్బు సంపాదించేవారు. దొంగ సంపాదించిన మొత్తం చెరి సగం పంచుకుని తెల్లవారుజామునాటికి వదులుకోవడం వారి దినచర్యగా ఉండేది.

ఒక రోజున గోపాల్ అనే పల్లెటూరి యువకుడు బొబ్బిలి పట్టణానికి వెళ్ళి ఒక గొర్రెం బజారులో [illegible] వద్ద నుండి కొనుక్కుని పల్లెటూరికి తీసుకెళ్తూ పాడుబడ్డ సత్రం దగ్గర కూర్చున్నాడు. ఇంతలో అతనికి [illegible] గడ్డ [illegible] నుండి [illegible] మాటలు వినిపించాయి. జాగ్రత్తగా ఆ మాటలు విన్నాడు. ఆ మాటలు ఇద్దరివి. దొంగలుగా ప్రసిద్ధికెక్కిన సతీశ్, పరేశ్ లని తెలుసుకున్నాడు. గొర్రెని దొంగిలించాలని [illegible] గోపాల్ పట్టణంలో [illegible] [illegible] నుండి [illegible] ఆలోచించి [illegible] నిలుచున్నాడు. [illegible] ఆశ్చర్యపోయిన వదంత [illegible]. ఇద్దరు దొంగలు ఒకరి ముఖాలు ఒకరు గొర్రె చూస్తున్నారు.

# సాయం మంచిదే



పేరు : ఎస్. మహాలక్ష్మి
అంశం : సాయం మంచిదే
(గ్రూపు) : బి.కామ్ (సి.ఎ)
రోల్ నెం : 42
టీచర్ పేరు : అరుణ టీచర్

విజయుడు, అజేయుడు అనే యువరాజులు ఇద్దరూ ఆశ్రమంలో గురువుగారి వద్ద విద్యాభ్యాసం పూర్తిచేశారు. వారిని తిరిగి రాజ్యానికి పంపేలోపు ఓ చిన్న పరీక్ష పెట్టానుకున్నారు గురువుగారు. ఇద్దరినీ పిలిపించి... 'నాయనా, మన ఆశ్రమానికి 70 కోసుల దూరంలో కొన్ని అటవిక జాతుల వారి గుహలున్నాయి. వాటిలో అమూల్యమైన మరకతమణి ఉంది. దాన్ని ఎవరు తొందరగా తీసుకొస్తారో వారే ఈ పరీక్షలో విజేత' అని చెప్పారు. దాంతో యువరాజులిద్దరూ గుహలను వెతుక్కుంటూ బయల్దేరారు. దారిలో వారికో వ్యక్తి తీవ్రగాయాలతో కనిపించాడు. ఆగితే ఆలస్యం అయిపోతుందని అజేయుడు ముందుకు వెళ్లిపోయాడు. కానీ విజయుడు మాత్రం ఆగి, అతడికి సపర్యలు చేసి ఎవరో ఏంటో కనుక్కున్నాడు. కాస్త స్థిమితపడి ఆ వ్యక్తి వెళ్లిపోయాక విజయుడు మళ్లీ బయల్దేరాడు. కొంతదూరం వెళ్లాక అతడికి అజేయుడు అటవిక తెగల చేతిలో బందీగా కనిపించాడు. వెంటనే విజయుడు వారితో స్నేహంగా మాట్లాడి అజేయుడిని విడిపించాడు. అంతేకాదు... వారు విజయుడిని గుహల వద్దకు తీసుకెళ్లి మరకతమణి కూడా ఇచ్చారు. ఇదంతా ఎలా సాధ్యమైందో అజేయుడికి అర్థం కాలేదు. అదే విషయం అడిగాడు. అప్పుడు విజయుడు... 'దారిలో గాయాలతో కనిపించిన వ్యక్తి వారి తెగలో నాయకుడే. వాళ్లెలా

అప్పుడు విజయుడు... 'దారిలో గాయాలలో కనిపించిన వ్యక్తి వారి చేతిలో దాడికి గురైనవాడే. వాళ్లెలా ప్రవర్తిస్తారో అలాగే నాకు చెప్పారు. దాన్ని బట్టి వారిని మా మాటలలో ఆకట్టుకున్నాను. వాళ్ల ద్వారానే మణిని కూడా సంపాదించాను'. అని చెప్పాడు. పక్కవారికి సాయం చేస్తే అది మనకూ మంచేనన్న విషయం అప్పుడే అజేయుడికి అర్థమైంది.

# పిరికి ఉడుత




Ch. వాసవి లక్ష్మి

గ్రూప్ :- బి.కాం (సి.ఎ)
రోల్.నెంబర్:- 9
టీచర్ పేరు:- కె. అరుణ
పుస్తకం పేరు:- పిరికి ఉడుత


అనగనగా ఓ అడవి. అందులో ఒక ఉడుత ఉండేది. అది చాలా పిరికిది. ఎప్పుడూ ఎంతో భయంభయంగా జీవించేది. చిన్న చిన్న జీవులు కనిపించినా కూడా దాక్కునేది. జంతువులన్నీ ఆ ఉడుత పిరికితనాన్ని చూసి ఎగతాళి చేసేవి. ఈ వెక్కిరింతలను అది భరించలేకపోయింది. కాకి తెలివైన పక్షి అని తెలుసుకుని దానికి సమస్యను వివరించింది. 'అలాగా భయపడాల్సిన అవసరం లేదు. నీకన్నా చిన్న జీవులతో ప్రేమగా కలిసిమెలిసి ఉండు. నీతో సమానమైన జంతువులతో కలివిడిగా, స్నేహంగా ఉండు. నీ కన్నా పెద్ద జంతువులతో వినయ విధేయతలతో ప్రవర్తించు. వాటికి ని వల్ల అయ్యే చిన్న చిన్న సాయాలు చేస్తుండు. అప్పుడు నిన్ను ఎవరూ పిరికిపంద అనరు. పైగా నిన్ను అభిమానిస్తారు' అని చెప్పింది కాకి. దానికి కృతజ్ఞతలు చెప్పి ఉడుత దాని దారిన అది వెళ్లిపోయింది. కాస్త దూరం వెళ్లాక దానికొక రామ చిలుక కనిపించింది. 'మిత్రమా! బాగున్నావా?' అని దాన్ని పలకరించింది. తన రెక్కల

చప్పుడు వినిపిస్తే చాలు, పారిపోయే ఉడుత తనను పలకరించడంతో రామచిలుక ఆశ్చర్యపోయింది. తర్వాత దానికి సమాధానం ఇచ్చింది. ఉడుత ఆనందంతో అక్కడి నుంచి మనం స్నేహితులం..... సరేనా!' అంది. తాబేళ్ళు కూడా ఒప్పుకున్నాయి. అదే సమయంలో అక్కడికి ఓ చిరుతపులి వచ్చింది. 'పులి బావా! ఎలా ఉన్నావు. నీకో విషయం తెలుసా? ఇప్పుడు నేను ఎవ్వరికీ భయపడటం లేదు.' అని ఆనందంగా చెప్పింది ఉడుత. 'ఏంటి..... నీకు నేనంటే కూడా భయం లేదా? అని అడిగింది చిరుతపులి. 'లేదు. ఇప్పుడు నేను ఎవ్వరికీ భయపడటం లేదు' అని చెప్పింది ఉడుత. దానికి చిర్రెత్తుకొచ్చి ఉడుతను మడుగులోకి తోసేసి వెళ్ళిపోయింది. తాబేళ్ళు అతికష్టం మీద ఉడుతను కాపాడి, ఒడ్డుకు చేర్చాయి. 'ఎవరికీ భయపడకూడదన్నది నిజమే! అలా అని అజాగ్రత్తగా కూడా ఉండకూడదు. హద్దులు మీరి ప్రవర్తిస్తే ఇలాంటి ఆపదలే ఎదురవుతాయి' అని తాబేళ్ళ సంఘంలోని ముసలి తాబేలు ఉడుతకు హితోపదేశం చేసింది.

# ...తల్లి మాట...

కథ...

అనగనగా ఒక గ్రామంలో ఓ బ్రాహ్మణుడు తన తల్లితో కలిసి నివసించేవాడు. ఒక రోజు ఒక పని మీద బ్రాహ్మణుడు వేరొక గ్రామానికి వెళ్ళాల్సి ఉంది. తన ప్రయాణానికి సిద్ధమవుతాడు. అప్పుడు తన తల్లి అంటుంది ఒంటరిగా నువ్వు ఒక్కడివే



ఎందుకు వెళతావు. నీతో పాటు ఎవరినైనా తోడు-తీసుకువెళ్ళు కదా అని. అంటుంది...

అప్పుడు ఆ బ్రాహ్మణుడు అంటాడు.

అప్పుడు ఆ బ్రాహ్మణుడు అంటాడు. నిజమే నేను
అడవి మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆ అడవిలో
భయంకరమైన ఏ క్రూర మృగాలు లేవు. దొంగలు లేరు.
అని చెబుతాడు. కానీ తల్లి మాట ఎప్పుడైనా వినే
బాగుంటుంది. కాదా అని తల్లి అంటుంది. చివరికి
అమ్మ భయపడకు నేను ఒక్కడినే వెళ్తా అని
త్వరగానే చెప్పి సాయంత్రానికి ఇంటికి తిరిగివస్తానని
చెబుతాడు. కానీ తన తల్లికి బ్రాహ్మణుడు ఒక్కడు
వెళ్లడం ఏమాత్రం ఇష్టంలేదని. దానితో ఇంటి దగ్గర
కోనేరు దగ్గరకు వెళుతుంది. కోనేరు నుంచి ఒక పీతను
తెస్తుంది. నువ్వు ఒక్కడివే వెళ్లడానికి నేను ఏమాత్రం
ఒప్పుకోను. ఇది తీసుకో ఈ పీతను నీ దగ్గర ఉంచుకో
అని తల్లి సంతోషపెట్టేందుకు ఆ పీతను తీసుకుంటాడు.
తన బ్యాగ్‌లో వేసుకుంటాడు ఆ తరువాత తన
బాగును తీసుకొని తన ప్రయాణాన్ని ప్రారంభిస్తాడు.
అది వేసవికాలం. ఆ బ్రాహ్మణుడు ఈ ఎండను

చెట్టుకోసం వెతికి పోయాడు. ఈశ్వరు అలా ఒక పెద్ద చెట్టును చూస్తాడు. ఆ చెట్టు కింద కాసేపు విశ్రాంతి తీసుకుందామనుకుంటాడు. బ్రాహ్మణుడు తన శరీరాన్ని తన విశ్రాంతి తీసుకుంటాడు. అలా పడుకొని ఆ బ్రాహ్మణుడు మెల్లగా నిద్రలోకి జారుకుంటాడు. ఆ చెట్టు పొదల్లో ఒక పాము నివసిస్తున్నది. ఆ పొదల్లోంచి బయటకు వచ్చిన పాము. బ్రాహ్మణుడు నిద్రిస్తున్నది. బ్రాహ్మణుడు పక్కన ఉన్న సంచిని చూస్తుంది. వెంటనే ఆ సంచి దగ్గరికి పాము వస్తుంది. సంచిలో ఉన్న ఆహారాన్ని తింటుంది. ఇది చూసిన కాకికి కోపం వస్తుంది. వెంటనే పాము మీద దాడి చేస్తుంది పాముని చంపేస్తుంది. కాసేపటి తర్వాత బ్రాహ్మణుడు మేల్కొంటాడు. వెంటనే తన సంచి వైపు చూస్తాడు. ఒక్కసారిగా సంచి దగ్గర పాము చనిపోవడం చూస్తాడు. ఆ కాకి పాము నుంచి తన ప్రాణాలు కాపాడిందని గ్రహిస్తాడు. తను హృదయపూర్వకంగా దానికి కృతజ్ఞతలు చెప్తాడు. ఈశ్వరు బయలుదేరుతాడు. తల్లి చెప్పిన మాటలను తప్పక సరిగా పాటిస్తే ఇలా ...


# తెలివైన తీర్పు

భీమునిపట్నంలో సచ్చిదానంద వర్మ అనే ఊరి పెద్ద ఉండేవాడు. అతను ఊరి ప్రజల వివాదాలను న్యాయంగా పరిష్కారం చేస్తాడని పేరొందాడు,

ఆయన ఒకరోజు బజారుకు వెళ్తుండగా దారిలో ఇద్దరు వ్యక్తులు వాదించుకోవడం గమనించాడు.

ఆ ఇద్దరిలో ఒకతను జమీందారు, మరొకతను ధాన్యం బస్తాలు మోసే పనివాడు. వారిద్దరి మధ్య వాదనకు కారణం... పనివాడు ఒక బరువైన బియ్యం బస్తా మోస్తుండగా, అది జారి జమీందారు కోడిపై పడడంతో అది మరణించింది. దాంతో జమీందారు ఆ పనివాడితో "న్యాయంగా నా కోడిని చంపేసావు. ఆ కోడి కనీసం ఇంకో సంవత్సరంలో యని





గుడ్లు పెట్టేది. ఇంత వెల చెల్లించాలి" అన్నారు.

పనివాడు "అయ్యా! నేను పేదవాడిని. ఇంత డబ్బు చెల్లించలేను, పొరపాటున నా చేతిలో కోడి మెడ విరిగింది. క్షమించండి! కోడి వెల మాత్రం కట్టగలను" అన్నాడు. చుట్టూ జనం గుమిగూడారు. గ్రామంలో అందరికీ సచ్చిదానంద వర్మ న్యాయం చూసి జనం అతను సరైన తీర్పునిస్తాడని ఆశించారు. జమీందారు, పనివాడు సచ్చిదానంద వర్మతో జరిగిన విషయం వివరించారు. కాసేపు ఆలోచించి సచ్చిదానంద వర్మ "జమీందారు వాదన సరైనదే. పనివాడు అతనికి కోడి వెల, సంవత్సరమంతా పెట్టబోయే గుడ్ల వెల కలిపి మొత్తం వంద రూపాయలు చెల్లించవలసిందే "అని చెప్పారు. అది విని అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. వారికి అతని తీర్పు అన్యాయంగా అనిపించింది. పనివాడు చాలా నిరాశపడ్డాడు.

సచ్చిదానంద వర్మ 'నా తీర్పు ఇంకా ముగియలేదు' అని కొనసాగించారు. జమీందారుతో "కోడి గుడ్లు పెట్టాలంటే నువ్వు దానికి ధాన్యం పెట్టాలిగా, మరి ఒక సంవత్సరంలో నీ కోడి ఎంత ధాన్యం తినేది? అని అడిగారు. "రెండు బస్తాలు స్వామి" అన్నారు జమీందారు. "అయితే ఆ రెండు బస్తాల ధాన్యం వెలను నువ్వు పనివాడికివ్వు" అన్నారు సచ్చిదానంద వర్మ. ఆయన తీర్పు అర్థంకాక జమీందారు అయోమయంగా చూశారు.

"ఏయే తేదీల రాబోయే సంవత్సరంలో నా కోడి గుడ్లు పోయే లాభం నువ్వు ఆశిస్తున్నావు. మరి సంవత్సరాంతం కోడికి నువ్వు పెట్టే ఖర్చు ఏమవుతుంది? కోడి లాభం అతను నీకివ్వాలంటే, ఆ కోడికయ్యే ఖర్చును నువ్వు అతనికివ్వాలి. కదా!" అంటూ వివరించాడు. సచ్చిదానంద వర్మ. రెండు బస్తాల ధాన్యం వెల తనకు రాబోయే వంద రూపాయల కంటే ఎక్కువ అని గ్రహించాడు. రామయ్య. సమగ్రమైన జనమందరూ తీర్పు విని సంతోషించారు. ధనియుడు పారిపోతున్న కోడిని చంపాడు కాబట్టి తన కోడి గుడ్లనిచ్చేదని రామయ్య ఒప్పుకున్నాడు.

# నీతి కథలు

## కుక్క - బావి కథ

అనగనగ ఒక ఊళ్లో ఒక కుక్క తన ఇరు బుజ్జి కుక్క పిల్లలతో, వాటికి మంచి బుద్ధులు నేర్పిస్తూ, హాయిగా కాలక్షేపం చేస్తూ ఉండేది. ఒక రోజు తన పిల్లలతో ఊళ్లో తిరుగు తుండగా ఒక బావి కనిపించింది. ఆ బావిని చూపించి ఎవరెప్పుడు ఆ బావి దగ్గరికి వెళ్లకండి, చాలా ప్రమాదం. అని చెప్పింది. కుక్క పిల్లలు ఒకరోజు ఆడుతూ ఆ బావి దగ్గరికి వచ్చాయి. వాటిలో ఒక బుజ్జికుక్క అమ్మ ఎందుకలా చెప్పింది? ఇదేమిటో చూడాలి. అనుకుంటూ ఆ బావిలోకి తొంగి చూసింది. బావిలో తన నీడని చూసి లోపల నిజంగా ఇంకొక కుక్క పిల్ల ఉందని, దాని వైపు అరవటం మొదలు పెట్టింది. లోపల ఆ కుక్క ప్రతిబింబం దాని లాగే అరవటం చూసి దానితో పోట్లాడటానికి బావిలోకి ఒక్క దూకు దూకింది. ఇంకేముంది. కుక్క నీళ్లల్లో పడి కొట్టుకుంటూ పెద్దగా రక్షించండి అని అరవటం మొదలుపెట్టింది. ఆ దారిన వెడుతున్న ఒక రైతు. అయ్యో!? కుక్క నీళ్లల్లో పడిపోయిందే పాపం." అని దానిని బయటికి తీసి రక్షించాడు.

* నీతి: పెద్దలు చెప్పిన మాటలు వినాలి. కావలంటే ప్రశ్నించ వచ్చు కాని ఎప్పుడు ధిక్కరించ కూడదు.

